
# ఎమర్జెన్సీ ప్రకటన ప్రజాస్వామ్యంపై చీకటిరోజు

- ఇందిరా గాంధీ స్వార్ధ రాజకీయ జీవితానికి రాజ్యాంగం అవమానం
- ఏమర్జెన్సీని వ్యతిరేకించిన వారిపై నియంతగా వ్యవరిస్తూ జైలుకు..
- ఈ నినాదాన్ని ఎప్పటికి మరచిపోకూడదంటే ప్రజలను చైతన్యపరచాలి
- బిజెపి రాష్ట్ర నాయకులు సారంగుల అమర్ నాద్
- జిల్లా అధ్యక్షులు రంగకిరణ్ ఆధ్వర్యంలో నిరసన
- నల్ల బ్యాడ్జీలతో నిరసన ర్యాలీ.. అంబేద్కర్ విగ్రహనికి వినతి

కొత్తగూడెం, జూన్25(కెరటం ప్రతినిధి)

ఎమర్జెన్సీ ప్రకటన ప్రజాస్వామ్యంపై చీకటిరోజు





అని, ఇందిరా గాంధీ స్వార్ద రాజకీయ జీవితానికి రాజ్యాంగం అవమానం పరిచారని, ఏమర్జెన్సిని వ్యతిరేకించిన వారిపై నియంతగా వ్యవరిస్తూ జైలుకు పంపారని, ఈ నినాదాన్ని ఎప్పటికి మరచిపోకూడదంటే ప్రజలను చైతన్యపరచాలని బిజెపి రాష్ట్ర నాయకులూ సారంగుల అమర్ నాద్ తెలిపారు. బిజేపి పార్టీ జిల్లా కార్యాలయంలో జాతీయ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అద్యక్షులు రంగకిరణ్ ఆధ్యర్యంలో భారతదేశంలో అలనాటి ఎమర్జెన్సికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేపటట్టం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిగా బిజెపి రాష్ట్ర నాయకులూ సారంగుల అమర్ నాద్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ 1975లో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ ఎమర్జెన్సి ప్రకటించారు. ఇది భారతదేశ ప్రజాస్వామ్యంపై చీకటిరోజుగా ఒక మాయని మచ్చ అని అన్నారు. కేవలం తన స్వార్ద రాజకీయ జీవితం కోసం రాజ్యాంగాన్ని అవమానపరిచి ఏకపక్షంగా అత్యవసర స్థితిని విధించిన 1975-77 మధ్యకాలంలోని 21-నెలలు ఏమర్జెన్సిని వ్యతిరేకించిన వారిపై నియంతగా వ్యవరిస్తూ జైలుకు పంపారని పెర్కున్నారు. ఎమర్జెన్సీ అనేది స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి భారతదేశ చరిత్రలో అత్యంత వివాదాస్పదమైన కాలాలలో ఒకటి, భవిష్యత్తులో మరల ఇలాంటి రోజులు రాకుండా ఉండాలంటే ఈ నినాదాన్ని ఎప్పటికి మరచిపోకూడదని ఈ విషయాన్ని ప్రజలకు వివరిస్తు వారిని చైతన్యపరచాలని కార్యకర్తలను సూచించారు. అనతరం పార్టీ కార్యాలయం నందు మొక్కలు నాటారు. తదనంతరం నాయకులూ నల్ల బ్యార్జిలు ధరించి నిరసన ర్యాలిగా వెళ్లి పోస్ట్ ఆఫీస్ సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహనికి వినతి పత్రం ఇచ్చారు.

ఈ కార్యక్రమలో పార్లమెంట్ కన్వినర్ ముస్కు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాటిపాముల ఐలయ్య,జిల్లా ఉపఅద్యక్షులు ఎర్రం రాజు బెహార, బిజ్జం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి బైని నిర్మల, కొత్తగూడెం పట్టణ అద్యక్షులు గోడుగు శ్రీధర్, పోడియం బాలరాజు, కొత్తగూడెం నియేజికవర్గ కన్వినర్ తిమ్మిరినరెంద్రబాబు,పిల్లి రాజేశ్వరరావు గమలపురం సత్యనారాయణ, మోర్చా రాష్ట్ర నాయకులూ మావునూరి మాధవ్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ ముసలయ్య, మరియు జిల్లా నాయకులూ రాష్ట్ర నాయకులూ వివిధ మండలాల అద్యక్షులు పాల్గొన్నారు.



## కలెక్టర్‌ను కలిసిన ప్రకృతి ఆశ్రమం సభ్యులు

కొత్తగూడెం, జూన్25(కెరటం ప్రతినిధి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కలెక్టర్ జితేష్ వి పాటిల్‌ని సోమవారం సాయంత్రం స్థానిక ప్రకృతి ఆశ్రమం సభ్యులు ఆయన ఛాంబర్లో మొక్కను అందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రకృతి, పర్యావరణ పరిరక్షణకు, సామాజిక రుగ్మతల నిర్మూలనకు, వారు చేపట్టే కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సభ్యులను అభినందించారు. మొక్కలు నాటుటకు, వాటి పరిరక్షణకు, ప్రభుత్వం వినూత్నంగా చేపట్టబోయే కార్యక్రమప్లాన్ని ఈ సందర్భంగా కలెక్టర్ సభ్యులకు అందించి, వివరించారు. పర్యావరణ పరిరక్షణకు తనవంతు సహకారం అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అవిశ్రాంత ప్రిన్సిపాల్, ప్రకృతి ఆశ్రమం గౌరవాధ్యక్షులు డా.బి.కృష్ణయ్య, ఆశ్రమ ముఖ్య సలహాదారు మొక్కల వెంకటయ్య, కో-ఆర్డినేటర్ జి. సుగుణా రావు, గౌరవ సభ్యులు మొక్కల రాజశేఖర్, మహమ్మద్ ముస్తఫా, పిల్లలమర్రి పిచ్చయ్య లు పాల్గొన్నారు.



## వైరా ఎమ్మెల్యేను కలిసిన మద్దెల

కొత్తగూడెం, జూన్25(కెరటం ప్రతినిధి)

కొత్తగూడెం హేమచంద్రపురంలోని ఎదురుగడ్డలో ఉన్న వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ స్వగృహానికి భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు, కవి ,సినీగీత రచయిత, గాయకులు సమాజసేవకులు , గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హెూల్డర్ ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ తన బృందంతో వెళ్లి, వారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఆత్మీయ అభినందన కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీ రాందాస్ నాయక్, ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ , జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొదురుపాక రాజేంద్రప్రసాద్, సంఘ రాష్ట్ర ఆర్గనైజర్ స్టీవెన్ లాజరస్ మరియు అంబేద్కర్ యువజన సంఘ నాయకులు మద్దెల ఆదర్శ్ , సాయి సుధీర్, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రూ.124 కోట్ల నిధులు మీరు తెచ్చారా..!?

- గత ప్రభుత్వంలో మంజూరైన నిధులను తన ఘనతగా చెప్పుకోవడం సిగ్గు చేటు
- కిన్నెరసాని మంచినీటి పథకం అమలులో చిత్తశుద్ధి లేదు..
- బహిరంగ చర్చకు సిద్ధమా....
- విలేకరుల సమావేశంలో ఎంఎల్‌ఏ కూనంనేనిపై నిప్పులు చెరిగిన కామేష్

కొత్తగూడెం, జూన్25(కెరటం ప్రతినిధి)



కొత్తగూడెం మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులపై స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేసుకుంటున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు. మంగళవారం స్థానిక కొత్తగూడెం క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పలు విషయాలపై సూటిగా స్పందించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు అవుతున్నప్పటికీ కొత్తగూడెం మున్సిపాలిటీకి ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో కిన్నెరసాని మంచినీటి కోసం నిధులు మంజూరైన వాటిని స్థానిక ఎమ్మెల్యే ఏదో తాను సాధించినట్లు చెప్పుకుంటూ తన ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తున్నారని, కిన్నెరసాని మంచినీటి పథకం కోసం రూ.124 కోట్ల నిధులను తీసుకొచ్చినట్లు తానే సాధించినట్లు ఎమ్మెల్యే కూనంనేని చెప్పుకుంటున్నారని ఇందులో ఎంత మాత్రం వాస్తవం లేదని గత సంవత్సరం తేది:29-09-2023 న పనులు మంజూరు అయ్యాయని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ హయాంలో కొనసాగుతున్న అమృత్ పథకంలో భాగంగా ఈ నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఈ నిధులను గత సంవత్సరం గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరు చేసినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ అమృత్ పథకం ఒక్క కొత్తగూడెం మున్సిపాలిటీకే కాకుండా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 26 మున్సిపాలిటీలకు అక్కడి అవసరాలను బట్టి నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో విడుదలైన నిధులకు గాను టెండర్లను కూడా పిలిచారని స్పష్టం చేశారు. మార్చిలోనే అగ్రిమెంట్ కూడా చేసుకున్న పనులకు తానేదో సాధించినట్లు నియోజకవర్గ ప్రజలను నమ్మించేందుకు ఎమ్మెల్యే కూనంనేని తాపత్రయం పడుతున్నారని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గ కిన్నరసాన్ని మంచినీటి పథకంలో అనేక సమస్యలు ఉన్నాయని ఏళ్లు గడుస్తున్నా కిన్నెరసాని పైప్ లైన్‌లో లీకేజీ సమస్యకు పరిష్కారం మాత్రం చూపడంలో ప్రతి ఒక్కరు విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీలో కనీసం కౌన్సిల్ తీర్మానం లేకుండానే నిధుల దుర్వినియోగం జరుగుతుందని, వార్డుల్లో,ప్రధాన రహదారుల్లో తడి చెత్త,పొడి చెత్తను సేకరించినందుకు చెత్త సేకరణ డబ్బాలను మంజూరు చేశారని కానీ ఈ చెత్త సేకరణకు సంబంధించిన విషయంలో కౌన్సిల్ తీర్మానం కూడా జరగలేదని, కాంట్రాక్టర్ ఎవరో...? ఎన్ని నిధులు మంజూరు చేశారో...? కూడా చెప్పాలని, కౌన్సిల్ తీర్మానమే జరిగనప్పుడు ఏ ప్రాతిపదికన నిధులు మంజూరు చేశారో...? చెప్పాలని డిమాండ్. దాదాపు 80 లక్షల రూపాయ రూపాయలు వెచ్చించి చెత్త సేకరణ కోసం ఒక లారీని కొన్నారని సదరు లారీ మాత్రం కొన్ని నెలలుగా అందుబాటులో లేదని ఎద్దేవా చేశారు.చెత్త సేకరించే ట్రాక్టర్ల కొరత తీవ్రంగా ఉందని,రెండు సంవత్సరాల క్రితం కొత్త ట్రాక్టర్లకు కొనుగోలు కోసం కౌన్సిల్ తీర్మానం చేసినప్పటికీ ఆ దిశగా అడుగులు వేయడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లిఖార్జున్ రావు,కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు సాయి, జిల్లా కార్యదర్శి మాలోత్ వీరు నాయక్, అసెంబ్లీ మహిళ కన్వీనర్ కాటబోయిన వసుంధర, అల్లకొండ శరత్, వినయ్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.